



కడెం ప్రాజెక్టును సందర్శిస్తున్న హైకోర్టు న్యాయాధికారి

కడెం అందాలు అద్భుతం

» హైకోర్టు న్యాయాధికారి సృజన

» నిర్మల్ జిల్లా న్యాయాధికారి శ్రీవాణితో కలిసి ప్రాజెక్టు సందర్శన

ఖానాపూర్, సెప్టెంబరు7 (ఆంధ్రజ్యోతి): కడెం ప్రాజెక్టు, ఇక్కడి పరిసర ప్రాంత అడవుల అందాలు అద్భుతంగా ఉన్నాయని, హైకోర్టు జడ్జి సృజన అభిప్రాయపడ్డారు. ఆదివారం జిల్లా ప్రధాన న్యాయాధికారి మూర్తి శ్రీవాణితో కలిసి ఆమె కడెం ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాజెక్టు పరిసర ప్రాంతాలు, ఇక్కడి ఎత్తైన కొండలు, చెట్లు, నదీ జలాలు, చల్లటి వాతావరణం పర్యాటకులను ఆకట్టుకుంటాయన్నారు. అనంతరం కడెం ప్రాజెక్టు వద్దఉన్న మిషన్ భగీరథ కోసం నిర్మించిన మంచినీటి ట్యాంకును సందర్శించారు. అక్కడి నుంచి ప్రాజెక్టులో కుటుంబ సభ్యులతో కలిసి బోటింగ్ చేస్తూ కడెంలోని అందాలను తిలకించారు.



బోటింగ్ చేస్తూ కడెం అందాలను తిలకిస్తున్న జడ్జి సృజన, జిల్లా న్యాయమూర్తి శ్రీవాణి



ఆధునాతన 108 వాహనాలు



మల్టీ ఛానల్ మానిటర్ విత్ డిఫిబిలాటర్



గుండెపోటు వచ్చిన వారికి ఉపయోగించే ఏఈడీ యంత్రం



క్షతగాత్రులను అంబులెన్స్‌లో ఆసుపత్రికి తీసుకెళ్తున్న 108 సిబ్బంది (ఫైల్)

ఆపత్కాలంలో అత్యాధునిక సేవలు

- జిల్లాలో 16 అంబులెన్స్ వాహనాలతో అత్యవసర సేవలు
- పదిచోట్ల ఆధునిక వాహనాలు
- ఏడాదిలో 24,161 కేసులకు అత్యవసర వైద్య సేవలు
- ఉత్తమ సేవలతో మన్ననలు పొందుతున్న 108 సేవా విభాగం

ఖానాపూర్,సెప్టెంబరు7 (ఆంధ్రజ్యోతి): పేద, ధనిక తేడా లేకుండా కులం, మతం బేధం లేకుండా ఆపదలో ఉన్న వారు ఒక్కఫోన్ చేస్తే కుయా.. కుయా.. కూత పెడుతూ 108 అంబులెన్స్ వాహనాలు క్షణాల్లో బాధితుల వద్దకు చేరుకుంటోంది. బాధితులకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా పురుడు పోసుకున్న 108 అంబులెన్స్ సేవలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ప్రమాదాలు, అనారోగ్యం బారినపడి ఆపత్కాలంలో ఉన్నవారి వద్దకు 108 అంబులెన్స్ నిమిషాల్లో చేరుకుని ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి నాణ్యమైన ప్రథమ చికిత్సను అందించి ఆసుపత్రికి వెళ్లేలోపు వారిని ఆయువునిస్తోంది.

జిల్లాల్లో ఏడు చోట్ల 108 సేవలు

జిల్లాలో ఈ ఏడాది కొత్తగా ఏడు మండలాల్లో 108 అంబులెన్స్ వాహనాల సేవలు ప్రారంభమయ్యాయి. కడెం, తానూర్, సోన్, లక్ష్మణచాంద, బాసర, లోకేశ్వరం, నర్సాపూర్(జి) మండలాల్లో ఈ ఏడాది జనవరి మాసం నుంచి 108 అంబులెన్స్ వాహనాల సేవలను అందుబాటులోకి తెచ్చారు. ఈయేడు 7మండలాల పరిధిలో ఎక్కడ ఏ ప్రమాదం జరిగినా గతంలో మాదిరిగా వేచిచూడాల్సిన పరిస్థితి లేకుండా క్షణాల్లో సేవలు అందుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.

అత్యాధునిక వైద్య పరికరాలు

జిల్లావ్యాప్తంగా 16 అంబులెన్స్ వాహనాలు సేవలందిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. కడెం, తానూర్, సోన్, లక్ష్మణచాంద, బాసర, లోకేశ్వరం, నర్సాపూర్(జి) మండలాలలో నూతనంగా 108 సేవలు ప్రారంభించిన 7 మండలాలతో పాటు ఖానాపూర్, మామడ, కుంటాల మూడు మండలాల్లో సైతం పాత వాహనాలను రిప్లై చేసి 3 కొత్త వాహనాలను అందుబాటులోకి తెచ్చారు. ఈ అంబులెన్స్ వాహనాలలో అత్యాధునిక మల్టీ ఛానల్ మానిటర్, సెక్షన్ ఆపరేటర్, సిరంజి పంప్, గుండెపోటు వచ్చినప్పుడు విద్యుత్ షాక్ కోసం ఉపయోగించే అత్యాధునిక ఏఈడీ పరికరం, ఆక్సిజన్ సిలిండర్స్ సహాస్ట్రెచర్, ప్రథమ చికిత్స వస్తు సామగ్రి, రక్తపోటు మానిటర్, స్టెతస్కోప్, స్పైరో మీటర్, నెబ్యులైజర్, గ్లూకోమీటర్, చూషణ యూనిట్, ఇన్ఫ్యూజన్ పంప్, వెంటిలేటర్, సహా 150రకాల మందులు ప్రథమ చికిత్స సామగ్రి అందుబాటులో ఉంటుంది.

ఈ ఏడాది 24,161 కేసులకు సేవలు

జిల్లాలో ఈ ఏడాది కాలంలో 108 అంబులెన్స్‌కు 24,161 మంది చేసిన ఫోన్‌కాల్‌లకు సేవాసిబ్బంది స్పందించారు. నగటున నెలకు 2వేలకు పైగా కేసులకు వైద్యసేవలను అందించారు. కేసులలో హార్ట్‌ఎటాక్, పాముకాటు, విషయం తాగడం, శ్వాసకోశ వ్యాధులు, పురిటి నొప్పులు ఇతరత్రా అత్యవసరమైన వైద్య సేవలు అందించారు. గర్భిణులకు కాన్పులను సైతం చేసి శభాష్ అనిపించుకున్నారు. ఈ వైద్యసేవల నిర్వహణకు ఒక్కో అంబులెన్స్‌లో ఇద్ద రు పైలట్లు, ఇద్దరు ఈఎంటీలు షిఫ్టుల వారిగా సేవ లు అందిస్తున్నారు. 108 సేవలు ఒక సంజీవనిలా 108 ఉపయోగపడుతుందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



108 సేవలతోనే నేను, నా బిడ్డ క్షేమంగా ఉన్నాం

• సునీత, కొమ్ము తండా, ఖానాపూర్

పురిటినొప్పులతో బాధపడుతున్న నన్ను 108కి సిబ్బంది ఫోన్ చేసిన క్షణాల్లో మా వద్దకు వాహనంతో వచ్చారు. కొమ్ముతండా నుంచి ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తున్న సమయంలోనే నేను అంబులెన్స్‌లో ప్రసవించాను. వారు అందించి సేవలతోనే నేను నాబిడ్డ క్షేమంగా ఉన్నాం.

ఆపదలో ఉన్నవారిని రక్షించేందుకు కృషి చేస్తున్నాం..

• డి.లింగాచారి, 108 విభాగం, మేనేజర్, నిర్మల్

108 సేవల ద్వారా ఆపదలో ఉన్నవారి ప్రాణాలను రక్షించేందుకు కృషి చేస్తున్నాం. అంబులెన్స్‌లో అత్యుత్తమ వైద్య పరికరాలతో ప్రథమ చికిత్స అందిస్తూనే రోగులను, క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలిస్తున్నాం. వీలైనంత త్వరగా చేరుకుని వైద్యం అందేలా చూస్తున్నాం.





ప్రధాన ఆలయాన్ని మూసివేస్తున్న అర్చకులు, అధికారులు

బాసర సరస్వతీ అమ్మవారి ఆలయం మూసివేత

బాసర, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): సంపూర్ణ చంద్ర గ్రహణం కారణంగా బాసర సరస్వతీ అమ్మవారి ఆలయాన్ని ఆదివారం మధ్యాహ్నం మూసేశారు. సరస్వతి ప్రధాన ఆలయంతోపాటు ఉపాలయాలకు మహానివేదన హారతి పూజలు నిర్వహించి ఆలయ అర్చకులు మూసేశారు. గ్రహణం వీడిన అనంతరం సోమవారం ఉయం 5 గంటలకు ఆలయాన్ని తిరిగి తెరవన్నారు. గ్రహణ దోష పూజలు సంప్రోక్షణ నిర్వహించి అమ్మవారికి ఉదయం జరిగే అభిషేక పూజ నిర్వహించనున్నారు. ఈ పూజకు భక్తులకు అనుమతి లేదని అధికారులు ప్రకటించారు. సోమవారం ఉదయం 7 గంటల నుంచి యథావిధిగా భక్తులకు రోజువారి సేవలు, దర్శనాలు కొనసాగుతాయని తెలిపారు.

భైంసా: చంద్రగ్రహణం కారణంగా భైంసాలోని ఆలయాలన్నీ ఆదివారం మూసేశారు. ఉదయం రోజువారి పూజలు ముగిసిన అనంతరం 11 గంటల ప్రాంతంలో ఆయా ఆలయాల ప్రధాన అర్చకులు మందిరాల ద్వారాలను మూసేశారు. హిందూ ఆగమశాస్త్ర నియమాల ప్రకారం ఆలయాల మూసివేసినట్లుగా భైంసా శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపాద్ కుమార్ అచార్యులు తెలిపారు. సోమవారం వేకువ జాము ఆలయాలు తిరిగి తెరువబడుతాయని పేర్కొన్నారు.

కదిలి, కాల్వ ఆలయాల మూసివేత

దిలావర్‌పూర్: సంపూర్ణ చంద్ర గ్రహణం నేపథ్యంలో ప్రసిద్ధ పురాతన పుణ్యక్షేత్రాలైన శ్రీ కదిలి పాప హరేశ్వరాలయం, శ్రీ కాల్వ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాలను ఆదివారం మూసేశారు. సోమవారం ఉదయం సంప్రోక్షణ, ప్రత్యేక పూజలు చేసిన అనంతరం దర్శనానికి భక్తులను అనుమతించనున్నట్లు ఆయా దేవస్థానాల జూనియర్ అసిస్టెంట్ జాదవ్ మాధవ్‌రావు పటేల్ తెలిపారు.

నర్సాపూర్‌లో మహిళల 'గాజుల సవ్వడి' వేడుక

నర్సాపూర్(జి), సెప్టెంబరు7 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని భరద్వాజ్‌నగర్ కాలనీలో మహిళలు 'గాజులసవ్వడి' కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం వినోదానికి మాత్రమే కాకుండా సంప్రదాయాలను, పర్యావరణ స్పృహను మేళవించి అందరినీ ఆకట్టుకుంది.



గాజులు వేసుకుంటున్న మహిళలు

మెహందీ, వాయినాలతో ..

ఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ వేడుకకు కాలనీ మహిళలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఒకరి చేతికి ఒకరు మెహందీ పెట్టుకుంటూ, పసుపు-కుంకుమలు, వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. కొత్త గాజులు ధరించి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, సరదా ఆటలు ఆడుతూ రోజంతా ఎంతో ఉల్లాసంగా గడిపారు. ఈ వేడుకలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలనే ఉద్దేశ్యంతో మహిళు పర్యావరణానికి హితంగా స్టీల్ ప్లేట్లలో భోజనం చేశారు.



మట్టి వినాయకుడిని షవర్ కింద నిమజ్జనం చేస్తున్న దృశ్యం

ఎకో నిమజ్జనం

» ప్రత్యేకంగా షవర్ ఏర్పాటు

» నీటి ధార కిందనే కరిగిన మట్టి గణపతి

» స్ఫూర్తిగా నిలిచిన నిర్మల్ క్లబ్

నిర్మల్, సెప్టెంబరు7 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణపై ప్రజలలో అవగాహన పెంపొందించేందు కోసం స్థానిక నిర్మల్ క్లబ్ సభ్యులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారంచుట్టారు. వినాయక విగ్రహ ప్రతిష్ఠాపనతోపాటు ఆ వినాయకుడి నిమజ్జనాన్ని నిర్మల్ క్లబ్ సభ్యులు ప్రత్యేకంగా నిర్వహించి, అందరి ప్రశంసలు అందుకున్నారు. మొదలైన నిమజ్జన శోభాయాత్ర వరకు భక్తిపాటలతో చేరుకుంది. ప్రధాన ద్వారంపై భాగంలో క్లబ్ నిర్వాహకులు ప్రత్యేకంగా నీటిషవర్‌ను ఏర్పాటు చేశారు. ట్రాక్టర్ పైనే ఉన్న వినాయకుడి మట్టి విగ్రహాన్ని షవర్ నీటి కింద ఉంచారు. దాదాపు 20 నిమిషాల వరకు షవర్ నీరు వినాయకుడి మట్టి విగ్రహాన్ని కరిగించింది. మట్టి వినాయకుడిని షవర్ కింద నిమజ్జనం చేసే దృశ్యాలను చూసేందుకు స్థానికులు పెద్దసంఖ్యలో క్లబ్ వద్దకు తరలివచ్చారు. దీనికారణంగా ప్రధానరోడ్డు జనంతో కిక్కిరిసిపోయింది. ఇదిలా ఉండగా క్లబ్ జనరల్ సెక్రటరీ ఎర్రవోతు రాజేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్‌లతోపాటు క్లబ్ సీనియర్ సభ్యులు, అడ్వకేట్లు అంజు కుమార్ రెడ్డి, కుండే రాజు, చంద్రశేఖర్ రెడ్డి, అప్పాల చక్రపాణి, మున్సిపల్ మాజీ చైర్మన్ జి.ఈశ్వర్, ఏ.రాజేందర్, ఎంబడి నరేష్, పి.బాపు, జీవన్‌గౌడ్, ఆమెడ కిషన్, వడ్యాల సత్యనారాయణ, అన్నపూర్ణ కన్స్‌ట్రక్షన్స్ డైరెక్టర్స్ సాగర్‌రావు, డాక్టర్ గంగాధర్, కూన రాజేశ్వర్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.



నిమజ్జనం కోసం వరుసలో ఉన్న గణనాథులు

రెండో రోజూ వినాయక నిమజ్జనం

నిర్మల్‌రూరల్, సెప్టెంబరు7 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో శనివారం ప్రారంభమైన శోభాయాత్ర ఆదివారం కూడా కొనసాగింది. ఆదివారం మధ్యాహ్నం తర్వాత మొదటి నెంబర్ గణపతిని నిమజ్జనం చేశారు. ఆదివారం అర్ధరాత్రి వరకు నిమజ్జనాల ప్రక్రియ పూర్తవుతుందని అధికారులు తెలిపారు. శోభాయాత్రలో డీజే పాటలకు భక్తులు నృత్యాలు చేస్తూ శోభాయమానంగా సాగింది.



వినాయక సాగర్ వద్ద గణపతి నిమజ్జనంలో పాల్గొన్న భక్తులు



గాంధీ చౌక్‌లో నృత్యం చేస్తున్న యువకులు



ఎన్టీఆర్ మార్గ్‌లోని 42 నెంబర్ లోకమాన్య గణేష్ శోభాయాత్ర కోలాటం వేస్తున్న మహిళలు



వినాయకసాగర్‌లో గంగమ్మ ఒడికి వెళ్తున్న గణనాథుడు



అల్ మంజార్ బీచ్‌లో నిమజ్జనం చేస్తున్న జిల్లావాసులు

దుబాయ్‌లో గణేష్ నిమజ్జనం

» అల్ మంజార్ బీచ్‌లో గణనాథులను నిమజ్జనం చేసిన నిర్మల్ జిల్లా వాసులు

నర్సాపూర్(జి), సెప్టెంబరు7(ఆంధ్రజ్యోతి): దుబాయ్‌లో ఉన్న నిర్మల్ జిల్లా వాసులు దుబాయ్‌లోని అల్ మంజార్ బీచ్‌లో గణేష్ నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతీఏటా నిర్వహించే ఈ నిమజ్జన వేడుకల్లో సట్ల రాజు, సట్ల మానస, రవి, రాజు, రంజిత్, తదితరులు పాల్గొన్నారు. వీరంతా కలిసి సంప్రదాయబద్ధంగా పూజలు, ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించి, వినాయకుడి విగ్రహాన్ని శోభాయాత్రగా తీసుకెళ్లి సముద్రంలో నిమజ్జనం చేశారు.



బంగల్‌పేట్‌లో నృత్యం చేస్తున్న యువకులు

గోదావరి తీరంలో నిమజ్జన సందడి



క్రేన్ల సాయంతో విగ్రహాల నిమజ్జనం



నిమజ్జనం కోసం నదికి తీసుకెళ్తున్న భక్తులు

బాసర, సెప్టెంబరు7 (ఆంధ్రజ్యోతి): బాసర గోదావరి తీరంలో గణనాథుల నిమజ్జనం సందడిగా సాగింది. వివిధ ప్రాంతాల నుంచి నది తీరానికి వచ్చిన గణనాథులను వంతెనపై నుంచి నదిలో వదిలారు. శనివారం రాత్రంతా ఎక్కువ సంఖ్యలో విగ్రహాల నిమజ్జనం జరిగాయి. ఆదివారం మధ్యాహ్నం వరకు నిమజ్జనం కొనసాగింది. నిజామాబాద్ పట్టణానికి సంబంధించి గతఏడాది నుంచి లోకేశ్వరం మండలం పంచగుడి వద్ద గల గోదావరి వంతెన వద్ద నిమజ్జన ఏర్పాట్లు చేస్తుండడంతో బాసరకు వచ్చే విగ్రహాల సంఖ్య తగ్గింది. ఆదివారం మధ్యాహ్నం వరకు సుమారు 200విగ్రహాలు బాసర వద్ధ నిమర్జనం చేశారు. అధికారులు వంతెనపై రాకపోకలపై ఆంక్షలు విధించినా విగ్రహాలు ఆశించినస్థాయిలో రాకపోవడంతో వాహనాలను యథావిధిగా అధికారులు అనుమతించారు. బాసరఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ట్రాఫిక్‌సమస్య తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు. నిజామాబాద్ జిల్లాయంత్రాంగం ఆధ్వర్యంలో వంతెనపై రెండు క్రేన్లతో నిమజ్జనం సాగింది.

భారీ వాహనాల నిలిపివేత

గోదావరి వంతెనపై విగ్రహాల నిమజ్జనం కారణంగా నిజామాబాద్ వైపు వెళ్లే భారీవాహనాలను అధికారులను నిలిపివేశారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఆదివారం సాయంత్రం 6గంటల తర్వాత వాహనాలను పంపించేశారు.

గడ్డెన్నవాగు ప్రాజెక్టు నీటి విడుదల నిలిపివేత

» నీటి నిల్వతో నిండు కుండను తలపిస్తున్న ప్రాజెక్టు



గడ్డెన్నవాగు ప్రాజెక్టు గేట్ల నుంచి నిలిచిన నీటి విడుదల

భైంసా, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాంతంలోని మహారాష్ట్రలో వర్షాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో గడ్డెన్నవాగు ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో తగ్గిపోయింది. దీంతో ఈ నెల అరంభం నుంచి ప్రాజెక్టు వరద గేట్ ద్వారా కొనసాగుతున్న నీటి వదిలివేతను ఆదివారం అధికారులు నిలిపివేసారు. శనివారం ప్రాజెక్టులోకి 1537 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగగా ఒక వరద గేట్ ద్వారా సుద్దవాగులోకి 2200 క్యూసెక్కుల వరద నీటిని వదిలి వేశారు. ఆదివారం ఉదయం వేళ వరకు ఇన్‌ఫ్లో క్రమంగా తగ్గుతూ పోయిన నేపథ్యంలో ప్రాజెక్టు నిర్వాహణాధికారులు పరిస్థితిని పర్యవేక్షించారు. ఇందులో భాగంగానే తెరిచిన ఒక వరద గేటును మూసివేసి దిగువన ఉన్న సుద్దవాగులోకి నీటి విడుదలను నిలిపివేశారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 358.7 మీటర్లు, నీటిసామర్థ్యం 1.83 టీఎంసీలుగా ఉంది. ఆదివారం వరదగేట్‌ను మూసి వేసి నీటి విడుదలను నిలిపివేసే సమయానికి ప్రాజెక్టు నీటి మట్టం 358.5 మీటర్లు, నీటి నిల్వలు 1.713 టీఎంసీలు ఉన్నాయి. వరుస సెలవులు వచ్చిన నేపథ్యంలో గడ్డెన్నవాగు ప్రాజెక్టుకు సందర్శకుల తాకిడి పెరిగింది. వర్షాలు, ఇన్‌ఫ్లో పరిస్థితులకు అనుగుణంగా తదుపరి చర్యలు తీసుకుంటామని ప్రాజెక్టు నిర్వాహణాధికారులు వెల్లడించారు.


మాజీ సర్పంచ్ నరోత్తం రెడ్డిని ఆహ్వానిస్తున్న రాష్ట్ర కో ఆర్డినేటర్

కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్

బోథ్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): సోనాల మండల కేంద్రానికి సర్పంచ్‌గా వ్యవహరించిన మాజీ సర్పంచ్ నరోత్తం రెడ్డి ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసీసీ విచార్ విభాగ్ రాష్ట్ర కోఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్, మాజీ సర్పంచ్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్‌లో చేరడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇందులో సోషల్ మీడియా కన్వీనర్ రమేష్, సీనియర్ నాయకులు గాజుల పోతన్న, సహకార సంఘం డైరెక్టర్ ఎల్.పోశెట్టి, చెట్ల పెల్లి అనిల్, తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఉపాధ్యాయుల ఎంపిక

ఉట్నూర్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): ఈ నెల తొమ్మిది, పది తేదీలలో హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఉట్నూర్ పాఠశాలల ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఆదివారం జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో 19 రకాల ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందని ఉట్నూర్ ఉపాధ్యాయులు తెలిపారు. అందులో ఉట్నూర్ మండలానికి చెందిన ఉపాధ్యాయులు ప్రతిభ చూపగా.. మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు చౌహాన్‌రవికుమార్ 400 మీటర్లు మయు 1500 పరుగు పందెంలో మొదటి స్థానం, మరో ఉపాధ్యాయుడు టి.అరుణ్‌సింగ్ స్విమ్మింగ్‌లో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు నిరూప్‌నాయక్ షటిల్ బాడ్మింటన్లో, ఉన్నత పాఠశాలకు చెందిన రాథోడ్‌ఉపేందర్ క్రికెట్‌లో ప్రతిభ చూపారు. వీరు ఈ నెల 9, 10వ తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి హైదరాబాద్ పోటీలకు ఎంపిక కావడంతో ఉట్నూర్ మండలం ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

'సోయం, తెల్లం జోలికి వస్తే ఖబడ్దార్'

ఆదిలాబాద్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): రాజ్‌గోండ్ సేవా సమితి ఆధ్వర్యంలో కొమురంభీం భవనంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గోండ్ ప్రధాన్ కోలాం నాయక్‌పోడ్ తోటి అంద్ తెగల నాయకులు సమావేశమై సుప్రీంకోర్టు లంబాడీలను తీయాలని సోయం, తెల్లం వెంకట్రావ్ కేసు వేసిన సందర్భంగా రాష్ట్రాలకు కేంద్రాలకు నోటీసులు జారీ చేసిందన్నారు. అలాగే సోయం బాపురావు, తెల్లం వెంకటరావుపై విమర్శలు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగం విషంరావు అన్నారు. ఆదివాసీలు అందరూ అన్ని సంఘాల ఉద్యమం చేయడానికి సిద్ధం కావడం జరిగిందన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు, మాజీ శాసనసభ్యులు, మాజీ ఎంపీలు అందరూ కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి లంబాడీలను ఎస్టీలు కాదు అని సుప్రీంకోర్టుకు నివేదికలు పంపాలని ఆదివాసీ సమాజం తరఫున కోరుతున్నామన్నారు. ఇందులో నాయకులు, తదితరులున్నారు.

గణనాథుడికి 56 రకాల నైవేద్యాలు

బోథ్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): బోథ్ మండల కేంద్రంలోని హనుమాన్ గణేష్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి 56 రకాల నైవేద్యాలను ఆదివారం భక్తులు సమర్పించారు. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని కాలనీవాసులు చేపట్టారు. కాగా, పిల్లలు, మహిళలు ఈ సందర్భంగా కలిసి ఆటలాడారు. పోటీల్లో విజేతలకు వ్యాపారవేత్త కస్తూరి, విశ్వనాథ్, సరళ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతుల నోటిఫికేసన్ విడుదల చేయాలి

● మంత్రిని కలిసిన టీపీటీఎఫ్ ప్రతినిధులు

ఉట్నూర్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): తెలంగాణలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతుల షెడ్యుల్లు విడుదల చేయాలని ఎస్సీ, ఎస్టీ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మాత్యులు అడ్లూరు లక్ష్మణ్‌కుమార్‌ని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) పక్షాన ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు కలిసి మెమోరాండం సమర్పించారు. ఆదివారం జగిత్యాల జిల్లా ధర్మపురిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిసి గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల పై ప్రాతినిత్యం చేయడం జరిగిందని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆత్రంభుజంరావు తెలిపారు. బదిలీలు మరియు ప్రమోషన్ల షెడ్యులు వెంటనే విడుదల చేయాలని, పండితులు మరియు పీఈటీ పోస్టులను అప్‌గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పించాలని, గిరిజన సంక్షేమ శాఖలోని విద్య మరియు వసతి గృహాలను వేరుచేసి విద్యాశాఖకు డీఈఓ పోస్టును వసతి గృహాలకు హాస్టల్ వెల్ఫేర్ అధికారులను నియమించి పర్యవేక్షణ చేయాలనికోరినట్లు తెలిపారు. ప్రస్తుతం అమలులో ఉన్న డిప్యూటీ వార్డెన్ వ్యవస్థను రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బోగ రమేష్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు కొక్కుల రామచంద్రం, ప్రధాన కార్యదర్శి ఎడ్లగోవర్ధన్, కుంరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కనక వెంకటేశ్వరరావు, ఆదిలాబాద్ జిల్లా ప్రధానకార్యదర్శి మర్సుకోల జ్ఞానేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.


మంత్రి లక్ష్మణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

● గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు.. అభినందనీయం

ఉట్నూర్: ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో సమస్యల పరిష్కారం కోసం అభివృద్ధి నిధులు కేటాయించాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, పార్లమెంట్ ఇన్‌చార్జీ ఆత్రం సుగుణక్క. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఆదివారం జగిత్యాల జిల్లా ధర్మపురిలో సుగుణక్క మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.


మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

మహాసభను జయప్రదం చేయండి : సీఐటీయూ

బోథ్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ కార్మికుల కోసం ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈనెల 10న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి కిరణ్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం లేబర్ కోట్లు తీసుకువచ్చి భవన నిర్మాణ కార్మికుల హక్కులను నిర్వీర్యం చేసిందన్నారు. కార్మికులకు రావాల్సిన హక్కులు దక్కకుండా పోతున్నాయన్నారు. 60ఏళ్లు నిండిన కార్మికులకు ప్రతినెలా రూ.10వేల పెన్షన్ ఇవ్వాలని పలు డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలపై డిమాండ్ల పరిష్కారం కోసం చేపట్టిన సమావేశాన్ని కార్మికులు విజయవంతం చేయాలని కోరారు. ఇందులో జిల్లా అధ్యక్షుడు బుజ్జి ఆసన్న, మాసం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అనిల్, భవన నిర్మాణ యూనియన్ నాయకులు, తదితరులు ఉన్నారు.

మథుర సమాజ్ ఐక్యత కోసం కృషి చేద్దాం

● రాధాకృష్ణ ఆలయలో 73 గ్రామాల పెద్దల సమావేశం

ఇంద్రవెల్లి, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): మథుర సమాజ్ ఐక్యత, చైతన్యం కోసం మనందరం కృషి చేయాల్సిన అవసరం ఉందని మథుర సమాజ్ పెద్దలు అన్నారు. ఆదివారం మండల కేందరంలోని రాధాకృష్ణ ఆలయలో 73 మథుర గ్రామాలు పెద్దలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సమాజ్ అభివృద్ధి, చైతన్యంపై చర్చించారు. మథుర సమాజ్ అన్ని రంగాల్లో వెనుకబడి ఉందని, సమాజ్ అభివృద్ధి, న్యాయమైన హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అదేవిధంగా త్వరలో మథుర సమాజ్ జిల్లా నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించడానికి తీర్మానం చేశారు. ఎన్నికలు నిర్వహించడానికి ఒక కమిటిని ఏర్పాటు చేయాలని, ఆ కమిటీలు సమాజ్ చైతన్యం, సమాజ్ అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తున్న ముగ్గురిని నియమించాలని, ఎన్నికలకు ప్రతీ గ్రామం నుంచి ఐదుగురు చొప్పున హాజరు కావాలని, ఎన్నికల సమయంలో ఎవరైనా ఇబ్బంది పడితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయా తండాల పెద్దల సమక్షంలో తీర్మానం చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల మథుర తండాల పెద్దలు ఫకీరా నాయక్, రంజిత్ నాయక్, సర్దార్‌సింగ్, బామన్, నారాయణ్‌సింగ్, పిప్రే, మంగల్‌సింగ్ కచ్‌కాడ్, భగ్వన్‌సింగ్ తగ్రే, బద్దుసింగ్ చోపడే, జైసింగ్ కాసవాత్, గోవింద్ పిప్రే, తలరాం, బహదూర్ సింగ్ తగ్రే, జగన్ బామన్, ప్రకాష్ తగ్రే, కేవాల్‌సింగ్ సాబ్లే, తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న మథుర సమాజ్ పెద్దలు


గిరిజన గ్రామాలకు రోడ్డు ఇలా..


..అంగన్‌వాడీ కేంద్రం

'ఆదికర్మయోగి'తో.. గిరి గ్రామాల అభివృద్ధి

(5వ పేజీ తరువాయి...)

మహబూబ్‌నగర్, ములు గు, నల్గొండ, వికారాబాద్ జిల్లాల్లో ఆది కర్మయోగి కార్యక్రమం చేపట్టడానికి నిశ్చయించింది. ఆయా జిల్లాల గిరిజన సంక్షేమ శాఖ అధికారులు జిల్లా నోడల్ అధికారిగా, బ్లాక్, మండల స్థాయిలో ఎంపీడీవోలు నోడల్ అధికారులుగా ఉంటున్నారు. గిరిజన సంక్షేమ శాఖ, ఐసీడీఎస్, వైద్య ఆరోగ్యశాఖ, విద్యా శాఖ, గ్రామీణ నీటిపారుదల శాక, అటవీ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖలకు సంబంధించిన ఏడుగురు ఉద్యోగులను బ్లాక్ లెవల్ మాస్టర్ ట్రైనీలుగా నియమించింది.

అభివృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు

50 శాతం గిరిజన జనాభా ఉన్న గ్రామాలను ఎంపిక చేసుకుని బ్లాక్ లెవల్ బృందాలు ఆయా గ్రామాలకు వెళ్లనున్నాయి. గిరిజనులతో సమావేశ మై గిరిజనుల ద్వారా అక్కడి సమస్యలను అక్కడి గిరిజనులు పెద్దలతో యువజన సంఘాలతో, మ హిళా సంఘాలతో కూర్చుండి తెలుసుకోవడంతో పాటు ఆయా గ్రామాలకు ప్రగతి కోసం ఎలాంటి అవసరాలు ఉన్నాయి. ప్రజలకు ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు కావాలి? అన్న విషయాలను క్షుణ్ణంగా తెలుసుకుని గ్రామస్థుల ద్వారానే 2030 వరకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరిగే విధంగా ప్రణాళికలు తయారు చేస్తారు. ఇలా దేశంలోని 30 రాష్ట్రాలలోని 550 జిల్లాల్లో ఉన్న 11 కోట్ల గిరిజన గ్రామాలను అభివృద్ధి చేయడంతో పాటు వారికి సంక్షేమ పథకాలు అందించి అభివృద్ధి చేయాలని భారత ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ భావిస్తుంది. గ్రామస్థాయి నుంచి సేకరించిన సమాచారంతో గిరిజనుల ప్రగతికి మార్గదర్శకం చేయవచ్చని అధికారులు భావిస్తున్నారు.

గిరిజన సంక్షేమ ద్వారా అన్ని రంగాల అభివృద్ధి

50శాతం గిరిజనులు నివసిస్తున్న గ్రామాలలో గిరిజన సంక్షేమ శాఖ ద్వారా సంక్షేమ పథకాలు అందించడంతో పాటు గిరిజనుల విద్యా, వైద్య రంగం సమస్యలను పరిష్కరించే విధంగా ఆసుపత్రులు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఏర్పాటు చేసి గిరిజనులకు మంచినీరు, వ్యవసాయ భూములకు సాగునీరు అందించే విధంగా కృషి చేస్తారు. అలాగే అటవీ శాఖ సమస్యలను పరిష్కరించడంతో పాటు మహిళ సంఘాలను అభివృద్ధి చేసి వారికి జీవనోపాదుల కార్యక్రమాలు అదించేలా ప్రణాళికలు తయారు చేస్తారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న యువతకు అవసరమయ్యే కార్యక్రమాలను అమలు చేస్తారు.

'అవార్డు మరింత బాధ్యతను పెంచింది'

బోథ్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని పొచ్చెర గ్రామానికి చెందిన ఎం.లక్ష్మారెడ్డి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకోవడంతో గ్రామస్థులు సన్మానించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుడు మాట్లాడుతూ తనకు అవార్డు ఇవ్వడం ఆనందమే అయినా బాధ్యత మరింతగా పెరిగిందన్నారు. తాను బోధించిన విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

నార్నూర్ రూరల్: గాదిగూడ మండలంలోని న్యూ ఆర్యభట్ట స్కూల్ ప్రిన్సిపాల్ ఇ.మెర్సీకు టీఆర్ఎస్ఎంఏ నుంచి బెస్ట్ టీచర్ అవార్డు దక్కింది. ఎస్టీయూ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందన్నారు. విద్యార్థులకు విద్య బుద్ధులను నేర్పి వారిని ప్రయోజకులను చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. బెస్ట్ టీచర్ అవార్డు రావడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ఎంఏ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


దొంగతనం జరిగిన తర్లపాడ్ అగ్గి మల్లన్న స్వామి ఆలయం

ఖానాపూర్‌లో దొంగల అలజడి

» మూడు ఆలయాలలో చోరీ

» ఏకంగా హుండీ, ఐదు సీసీ కెమెరాలు అపహరణ


తెరుచుకొని ఉన్న వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయం తలుపులు

ఖానాపూర్, సెప్టెంబరు7 (ఆంధ్రజ్యోతి): ఖానాపూర్‌లో దొంగలు అలజడి సృష్టించారు. ఇటు ప్రజలు.. అటు పోలీసు యంత్రాంగం అంతా వినాయక నిమజ్జన వేడుకలలో ఉన్న సమయంలో దొంగలు అదును చూసి మూడు ఆలయాల్లో చోరీకి పాల్పడ్డారు. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం.. ఖానాపూర్ పట్టణ శివారులోని శ్రీవీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఆలయంలోని నాలుగు సీసీ కెమెరాలను ధ్వంసం చేసి డీవీఆర్ సహా సీసీ కెమెరాల సామాగ్రిని ఎత్తుకెళ్లారు. తర్లపాడ్ గ్రామంలో గల ఓకారేశ్వర స్వామి ఆలయంలో ఏకంగా డబ్బులతోపాటు హుండీ, ఆల యంలో అమర్చిన సీసీ కెమెరాను అపహరించుకు వెళ్లారు. అలాగే గ్రామంలోని అగ్గి మల్లన్నస్వామి ఆలయంలో హుండీని పగలగొట్టి అందులోని నగదును అపహరించుకు వెళ్లారు. పట్టణంలోని శివాజీ నగర్ కాలనీకి చెందిన శ్రీనివాస్ తన ఇంటి ముందు నిలిపి ఉంచిన బైకును దొంగలు ఎత్తుకెళ్లారు. ఒకే రోజు రాత్రి ఖానాపూర్ పరిసర ప్రాంతాలలో నాలుగు చోట్ల దొంగతనాలు జరగడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై ఎస్సై రాహుల్ గైక్వాడ్‌ని వివరణ కోరగా త్వరగా తమకు అందిన ఫిర్యాదుల ప్రకారం కేసు నమోదు చేసుకుని విచారణ చేపడతామన్నారు.

హమ్మయ్య.. బంగారం దొరికింది

» బ్యాగ్‌తో సహా బంగారం అప్పగించిన ఆటోడ్రైవర్


బంగారు నగలు ఇవే..

లక్ష్మణచాంద, సెప్టెంబరు7 (ఆంధ్రజ్యోతి): నిర్మల్‌కు చెందిన ఆరోగ్య మిత్ర కొంక సుజాత శనివారం పోగొట్టుకున్న దాదాపు 17.10 లక్ష ల విలువ గల 16 తులాల బంగారం ఆదివారం దొరికింది. బంగారం పోగొట్టుకున్న విషయం 'ఆంధ్రజ్యోతి' దినపత్రిక, సోషల్ మీడియాల్లో రావడంతో ఆ బ్యాగు లక్ష్మణచాందలోని రాచాపూర్‌కు చెందిన ఆటో డ్రైవర్ సాయికుమార్‌కు దొరికిన విషయాన్ని ప్రత్యక్షంగా చూసిన కొందరు సుజాతకు ఫోన్‌చేసి చెప్పారు. దీంతో ఆమె వడ్యాల్‌లోని తమకు తెలిసిన వ్యక్తుల ద్వారాఆరా తీసి ఆటోడ్రైవర్ సాయికుమార్ వద్దకు చేరుకుంది. తనకు దొరికిన బ్యాగును సాయికుమార్ సుజాతకు అప్పగించాడు. రూ.లక్షల విలువ గల బంగారం తిరిగి ఇచ్చిన సాయి కుమార్‌కు రూ.25వేలు నజరానాగా ఇచ్చినట్లు సుజాత తెలిపింది.

మొరం తవ్వకాలను ఆపాలని గ్రామస్థుల ఆందోళన

» గ్రామంలోకి జేసీబీ ట్రాక్టర్ల తరలింపు

» అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన

» జేసీబీ గుంతలలో పడి 16 గేదెలు మృతి చెందాయి: రైతులు

నిర్మల్, సెప్టెంబరు7 (ఆంధ్రజ్యోతి): తమ గ్రామశివారులో మొరం అక్రమ తవ్వకాలను ఆపాలని కోరుతూ పార్‌పెల్లి గ్రామస్థులు ఆదివారం ఆందోళనకు దిగారు. గ్రామంలోని చౌరస్తాలో బైఠాయించి నిరసన తెలిపారు. మండలంలోని పార్‌పెల్లి గ్రామశివారులోని భీమన్న గుట్ట, గోసమోడి గుట్టల మధ్య నుంచి అక్రమంగా గత ఐదేళ్లుగా ఎటువంటి అనుమతులు లేకుండా మొరం తరలిస్తున్నారని గ్రామస్థులు ఆరోపించారు. మొరం తరలించొద్దని ఎన్నిసార్లు చెప్పినా వినకుండా శనివారం కూడా పార్‌పెల్లి గ్రామశివారులోని భీమన్నగుట్ట, గోసమోడి గుట్టపైన జేసీబీతో మొరం తరలించారు. విషయం తెలుసుకున్న గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, యూత్ సభ్యులు, గ్రామస్థులు అక్కడికి చేరుకుని మొరం తవ్వకాలు ఆపాలని కోరారు. వారు విన్పించుకోకపోవడంతో వీడీసీ సభ్యులు మొరం తరలిస్తున్న జేసీబీ ట్రాక్టర్లను గ్రామంలోకి తీసుకువచ్చారు.

మొరం తరలింపును ఆపాలి

ఆదివారం వీడీసీ సభ్యులతోపాటు గ్రామానికి చెందిన యూత్‌సభ్యులు, గ్రామస్థులు భీమన్నగుట్ట, గోసమోడి గుట్ట వద్దకు వచ్చి ఆందోళన చేపట్టారు. కొన్నేళ్లుగా గ్రామం శివారులోని మొరాన్ని తరలిస్తున్నారని ఆరోపించారు. తమ గ్రామ శివారులోని ప్రభుత్వ భూములకు డీ- 1 పట్టాలు తెచ్చి కొందరు వ్యక్తులు అక్రమంగా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని పట్టాలు చేసుకుంటున్నారని పార్‌పెల్లి గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. దీనితో గుట్ట నుంచి మొరం తరలిస్తున్నారని అన్నారు. ఆ భూమి ప్రభుత్వానిదని గ్రామస్థులు చెప్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించాలని కాపాడాలని కోరుతున్నారు.


జేసీబీతో తవ్విన గుంతలను చూపుతున్న పార్‌పెల్లి గ్రామస్థులు

ఇప్పటికే 16 పశువుల మృతి

అక్రమంగా గ్రామశివారులోని గుట్ట ప్రాంతం నుంచి మొరం తరలిస్తుండటంతో జేసీబీతో తీసిన గుంతల్లో మేతకు వెళ్లిన పశువులు పడి బయట పడలేక 16 పశువులు మృత్యువాత పడ్డాయని గ్రామస్థులు చెప్తున్నారు.

హద్దులు నిర్ణయించాలి

తమ గ్రామంలోని ప్రభుత్వ భూముల హద్దులను వెంటనే రెవెన్యూ అధికారులు గుర్తించేలాగా చర్యలు చేపట్టాలి. తమ గ్రామ శివారు ఎక్కడ వరకు ఉందో తెలియజేయాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలి.


పార్‌పెల్లికి తరలించిన జేసీబీ, ట్రాక్టర్

ఎవరూ పట్టించుకోవడం లేదు: గ్రామస్థులు

గ్రామశివారులో గత కొన్నేళ్లుగా మొరం తరలిస్తున్నారని, దీంతో గ్రామ పశువులకు మేత ఇబ్బందిగా మారిందని గ్రామస్థులు చెప్తున్నారు. ఈ విషయంపై తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్థులు చెప్తున్నారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

మొరం అక్రమ తవ్వకాలు చేస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలి

తమ గ్రామ శివారు నుండి ఎటువంటి అనుమతి లేకుండా మొరం అక్రమంగా తరలిస్తున్న వ్యక్తులపై రెవెన్యూ అధికారులు, ఇటు మైనింగ్ అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టి అక్రమంగా మొరం తరలిస్తున్న వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని వాహనాలు సీజ్ చేయాలని కోరుతున్నాం.

రెండు కార్లు ఢీ : నలుగురికి గాయాలు


ఘటనా స్థలం వద్ద గాయాలైన వ్యక్తి

ముథోల్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని తరోడా గ్రామం వద్ద ఆదివారం రాత్రి ఎదురెదురుగా రెండు కార్లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కార్లలో ప్రయాణిస్తున్న నలుగురికి గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం భైంసా నుంచి నిజామాబాద్ వైపు వెళ్తున్న కారు, నిజామాబాద్ నుంచి భైంసావైపు వెళ్తున్న కారు రెండు తరోడా బస్టాండ్ వద్ద ఢీకొన్నాయి. అయితే ఈ ప్రమాదంలో నిజామాబాద్ జిల్లాకు చెం దిన బలరాం, అనసూయ, అనురాధలకు, భైంసాకు చెందిన శివాజీకి గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి ముథోల్ ఎస్సై బిట్ల పెర్సెస్ చేరుకొని క్షతగాత్రులను ప్రైవేట్‌వాహనంలో చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షుడికి స్వాగతం పలికిన జిల్లా కవులు

నిర్మల్ రూరల్, సెప్టెంబరు7 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కొండి మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఉదారి నాగదాసు స్మారక అవార్డు అందజేయడానికి వెళ్తున్న సందర్భంగా నిర్మల్ వచ్చారు. వారిని తెలంగాణ రచయితల వేదిక జిల్లా సభ్యులు ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా కొండి మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర కవులు ప్రజల పక్షాన నిలబడి తమ రచనను సాగించాలని తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను, తెలంగాణ భాష నుడికారాలను భావితరాలకు అందించే విధంగా తమ కలలను ముందుకు సాగించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కవులు పోలీస్ భీమేష్, అంబటి నారాయణ రాసిన పుస్తకాలను అందజేయడం జరిగింది. అదేవిధంగా బి. వెంకటేశ్వర్లు రాసిన తలుపుల పుటలు కవిత్వం పుస్తకాన్ని అందరికీ అందించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు నేరెళ్ల హనుమంతు, కోశాధికారి పోలీస్ భీమేష్, ముఖ్య సలహాదారులు డా. తుమ్మల దేవరావు, సాహితీ విమర్శకులు అబ్బడి రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

నర్సాపూర్(జి), సెప్టెంబరు7(ఆంధ్రజ్యోతి): మండలం కేంద్రంలోని రెడ్డిఫంక్షన్ హాల్‌లో తెలంగాణ మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశమయ్యారు. నిర్మల్ జిల్లా మహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలు భవాని ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అపర్ణ, జనరల్ సెక్రటరీ శ్రీలత రెడ్డి, కర్ణ యాదవ్, ఫాతిమా, భోజవ్వ, పలు మండలాల అధ్యక్షురాల్లు హాజరయ్యారు. సమావేశానికి నర్సాపూర్ మండల అధ్యక్షులు ఇంద్రకరణ్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు ఉమామహేశ్వర్, భోజన్నలు హాజరయ్యారు.

సంతోషిమాత మందిర పునర్‌నిర్మాణానికి కృషి

» ముథోల్ మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావ్ పాటిల్


ఆలయ కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న నారాయణరావ్ పాటిల్

భైంసా, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): భైంసాలోని సంతోషిమాత మందిర పునర్‌నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరికి కృషి చేస్తానని ముథోల్ మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావ్ పాటిల్ వెల్లడించారు. ఆదివారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చందులాల్ నేతృత్వంలో ఆలయ కమిటీ ప్రతినిధుల బృందం భైంసాలోని క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పాటిల్‌తో భేటి అయ్యారు. మందిర పరిస్థితులు, పునర్ నిర్మాణ అవశ్యకత తదితర అంశాలన్నీంటిని ఆలయ కమిటీ ప్రతినిధుల బృందం వివరించింది. స్పందించిన ఆయన బాధ్యతాయుతమైన విధానాల ద్వారా ఆలయ పునర్ నిర్మాణానికి తోడ్పాటునిస్తానని పేర్కొన్నారు. ఇప్పటికే పట్టణ పరిధిలోని సుదవాగు శివాలయ రోడ్డు నిర్మాణానికి రూ.65 లక్షలు మంజూరీ చేయించగా పనులు సైతం పూర్తయ్యాయని, ఏకముఖి హనుమాన్ ఆలయ రోడ్డు నిర్మాణాకి రూ 18 లక్షలు మంజూరీ చేయించినట్లు చెప్పారు. సంతోషిమాత మందిర పునర్ నిర్మాణానికి అవసరమైన రూ.60 లక్షల నిధులను మంజూరీ చేయిస్తానని స్పష్టం చేశారు.

'ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సేవలపై పుస్తక రూపకల్పనకు చర్యలు'

భైంసా, సెప్టెంబరు7(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల కృషి, సేవలను సమగ్రంగా ప్రతిబింబించే రీతిలో పుస్తకాన్ని రూపొందించనున్నట్లుగా తెలంగాణ తెలుగుకళా నిలయం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జాదవ్ పుండలీక్‌రావ్ పాటిల్, కడారి దశరథ్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. పరస్పర సహకారంతో పుస్తకాన్ని వెలువరించేలా చర్యలు చేపట్టినట్లుగా పేర్కొన్నారు. ఆసక్తిగల ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు తమ విధుల నిర్వాహణ కాలంలో చేసిన విశిష్ట సేవలు, నిర్మాణాత్మక పనులు, సమాజానికి అందించిన తోడ్పాటు తదితర అంశాలను లిఖిత పూర్వకంగా అందించాలని కోరారు. పుస్తకం భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలపడమే కాకుండా విశ్రాంత ఉద్యోగులకు గౌరవప్రదంగా గుర్తించడానికి దోహదపడుతుందని కళానిలయం పేర్కొంది.

మామడలో వినాయక నిమజ్జన శోభాయాత్రలో స్వల్ప ఉద్రిక్తత

మామడ, సెప్టెంబరు7 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలో ఆదివారం రోజున వినాయక నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. నిబంధనల ప్రకారం సమయం మించి డీజే వాహనం నిలిచిన నేపథ్యంలో పోలీస్ అధికారులు వాహనాన్ని ముందుకు కదిలించాలని సూచించారు. పోలీసులకు కొందరు యువకులు అభ్యంతరం తెలుపుతూ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. పోలీసుల విధులకు ఆటంకం కలిగించే విధంగా ప్రయత్నించడంతో వాగ్వాదం ఉధృతంగా, పరిస్థితి మరింత ఉద్రిక్తతకు దారి తీసింది. విషయం తెలుసుకున్న మామడ ఎస్సై అశోక్ రంగంలోకి దిగుతూ పరిస్థితి నియంత్రించేందుకు చర్యలు చేపట్టారు. ఈ చర్యలతో మరోసారి వాగ్వాదం భగ్గుమంది. కొందరు యువకులు పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు ఎలాంటి పెద్ద ఘటనలు జరగకుండా శాంతి భద్రతలు పునరుద్ధరించారు. సంఘటనకు సంబంధించిన వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. ఈ ఘటనపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. దీనిపై మామడ ఎస్సై అశోక్‌ను వివరణ కోరగా ఒక గణేష్ మండలి సభ్యులు గణపతిని రోడ్డుకు అడ్డంగా పెట్టారని గ్రామస్థులు, మా పోలీస్ సిబ్బంది అడిగిన తీయకపోవడంతో పక్కకు తీయించి వేరే గణేష్‌లను నిమజ్జనానికి తరలించామని, అందరికీ నచ్చజెప్పి శాంతియుతంగా గణేష్ నిమజ్జనం జరిపించామని తెలిపారు.



ఇచ్చోడలో ఆదివాసీ గణేశ్ మండలి వద్ద నృత్యాలు చేస్తున్న మహిళలు



ఇచ్చోడలో నిమజ్జనానికి తరలిన వినాయకులు

బై బై గణేశా

● ఆది దేవుడి నిమజ్జన వైభవం ● వినాయకుడికి వీడ్కోలు పలికేందుకు భారీగా వచ్చిన భక్తులు ● ప్రశాంతంగా ముగిసిన వేడుకలు



ఇచ్చోడలో ప్రసాద వితరణ చేస్తున్న సంఘ సభ్యులు

ఇచ్చోడ, సెప్టెంబరు, 7 (ఆంధ్రజ్యోతి) : గణపతి నిమజ్జనోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. ఇచ్చోడ మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా లడ్డూ, ఇతర సామగ్రి వేలంపాటలు నిర్వహించారు. అనంతరం డీజే పాటలు, డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా తీసుకెళ్లి ప్రతిమలను సమీప చెరువులో నిమజ్జనం చేశారు. శనివారం సాయంత్రం నిర్వహించిన శోభ యాత్ర ఇచ్చోడ పట్టణంలోని ప్రధాన కూడళ్ల మీదుగా సాగింది. ఇచ్చోడకు చెందిన నాయిబ్రహ్మణ్ సేవాసంఘం సభ్యులు, ఇచ్చోడకు చెందిన ప్లైవుడ్, హార్డ్‌వేర్ సంఘం ఆధ్వర్యంలో శోభయాత్రకు వచ్చిన భక్తులకు అన్నప్రసాదాలను అందించారు. ఎక్కడ ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉట్నూర్ ఏఎస్పీ కాజల్‌సింగ్, సీఐ రాజు నేతృత్వంలో భారీ బందోబస్తును ఏర్పాటుచేశారు.





ఖానాపూర్‌లో నిమజ్జనానికి తరలివచ్చిన గణపతికి పూజలు చేస్తున్న దృశ్యం





వినాయకుడి వద్ద అధికారులు, నాయకులు, యువకులు



బొజ్జ గణపయ్యను గంగమ్మ ఒడికి చేర్చుతున్న యువకులు, మండప నిర్వాహకులు

ఖానాపూర్‌లో ముగిసిన వినాయక నిమజ్జనం

ఖానాపూర్: వినాయక చవితి నుండి నవరాత్రుల పాటు పూజించిన గణేశ్ మహారాజ్‌కి ఖానాపూర్ పట్టణ ప్రజలు బై... బై... చెప్పారు. ఆదివారం మధ్యాహ్నంతో ఖానాపూర్‌లో వినాయక నవరాత్రి మహోత్సవాలు ముగిశాయి. చివరి రోజు ఖానాపూర్‌లో వినాయక నిమజ్జనం అత్యంత వైభవంగా సాగింది. శనివారం రాత్రి నుండి ప్రారంభమైన నిమజ్జన శోభాయాత్ర ఆదివారం మధ్యాహ్నం వరకు కొనసాగింది. పట్టణంలోని 14 ప్రధాన గణేష్ మండళ్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను వరుస క్రమంలో ఉత్తర వాహిని గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. పట్టణంలోని అన్ని ప్రధాన కాలనీల నుండి వచ్చిన వినాయక విగ్రహాలు వరుస క్రమంలో వివేకానంద చౌక్ నుండి శాంతినగర్, శివాజీ నగర్, సాయి నగర్, శ్రీరామ్‌నగర్‌ల మీదుగా ఉత్తర వాహిని గోదావరి నది తీరానికి చేరుకునేలా అధికారులు రూట్ మ్యాప్‌లో సిద్ధం చేశారు. ఈ రూట్ మ్యాప్ ఆధారంగా 14 వినాయక విగ్రహాలను గోదావరి నదికి తరలించారు. నిమజ్జన మహోత్సవం సందర్భంగా పట్టణంలోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలకు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, బీజేపీ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్‌లు హాజరయ్యారు. నిమజ్జన శోభాయాత్రలో యువకులతో కలిసి ఎమ్మెల్యే బొజ్జు పటేల్ నృత్యాలు చేయడం అక్కడి వారిని ఆకట్టుకుంది. నది తీరంలో మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, తహసీల్దార్ సుజాత, సీఐ అజయ్, ఫైర్ అధికారి జావేద్ అలీ, ఇతర అధికారులతో పాటు హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు మంత్రరాజం సురేష్, మున్సిపల్ మాజీ చైర్మన్లు చిన్నం సత్యం, అంకం రాజేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొనికేని దయానంద్ సహా పలు రాజకీయ పార్టీల నాయకులు ఆయా కాలనీల పెద్దలు, పట్టణ అభివృద్ధి కమిటీల అధ్యక్షులు ఉండి నిమజ్జనం సమయంలో ఎటువంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు చేపట్టారు. ఆదివారం మధ్యాహ్నం 12.30 గంటలకు 14వ నెంబర్ వినాయకుడిని నిమజ్జనం చేయడం ద్వారా ఖానాపూర్ పట్టణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ముగిశాయి.



ఖానాపూర్ వద్ద ఉత్తర వాహిని గోదావరిలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేస్తున్న దృశ్యం



వినాయక నిమజ్జన విధుల్లో ఉన్న పోలీసు అధికారులకు, సిబ్బందికి అల్పాహారం అందజేస్తున్న నిర్వాహకులు

ఉత్తర వాహిని తీరంలో భక్తులకు అల్పాహారం పంపిణీ

» నిర్మల్ వైద్యుడు దేవేందర్ రెడ్డి ఉదారత

» నిమజ్జనానికి తరలివచ్చిన 1500 మంది భక్తులకు ఉచితంగా అల్పాహారం

ఖానాపూర్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : ఖానాపూర్ పట్టణంలో వినాయక నిమజ్జనం వేళ నిర్మల్‌కు చెందిన ఓ ప్రైవేట్ ఆసుపత్రి వైద్యులు దేవేందర్ రెడ్డి తన ఉదారతను చాటుకున్నారు. నిమజ్జన మహోత్సవంలో భాగంగా ఆదివారం ఉదయం గోదావరి నది తీరానికి తరలివచ్చిన భక్తులకు ఉచితంగా అల్పాహారాన్ని అందజేశారు. ఈ ఉచిత అల్పాహారాన్ని మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, ఖానాపూర్ ఎంపీడీవో రత్నాకర్ రావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కొక్కుల ప్రదీప్ మాట్లాడుతూ... ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గోదావరి నది తీరంలోకి వచ్చిన భక్తులందరికీ అల్పాహారాన్ని అందజేసినట్లు పేర్కొన్నారు. 1500ల మందికి పైగా అల్పాహారాన్ని ఉచితంగా పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు జితేందర్, అశోక్, రిటైర్డ్ ఉపాధ్యాయులు చింతపండు సత్తయ్య, ఖానాపూర్‌కు చెందిన సీనియర్ నాయకులు కౌట మహేష్, కాలేరి దివాకర్, తోట సుమిత్, తదితరులు సేవలందించారు. నిమజ్జనానికి వచ్చిన భక్తులకే కాకుండా నిమజ్జన శోభాయాత్రలో విధులు నిర్వహించిన ఆయా శాఖల అధికారులకు, సిబ్బందికి సైతం ఉచితంగా అల్పాహారం అందజేసిన వైద్యులు దేవేందర్ రెడ్డిని స్థానికులు కొనియాడారు.



ఉచిత అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, ఎంపీడీవో రత్నాకర్‌రావు



వరసిద్ధి కర్ర వినాయకుని హుండీ లెక్కిస్తున్న కమిటీ సభ్యులు

కర్ర వరసిద్ధి వినాయకుని హుండీ లెక్కింపు

తానూర్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బోసి గ్రామంలో మహాదేవుని ఆలయంలో కొలువుదీరిన శ్రీ కర్ర వరసిద్ధి వినాయకున్ని నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు సమర్పించిన నగదు, వెండి బంగారు ఆభరణాలు, ముడుపుల రూపంలో వచ్చిన హుండీని ఆదివారం ఆలయ కమిటీ , గ్రామ కమిటీ, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఆలయ సభ్యులు లెక్కించారు. నగదు రూపంలో 1,56,550 ఒక అమెరికా డాలర్ రాగ, హుండీలో ఒక వెండి ఉంగరం వెండితో తయారు చేసిన రెండు కళ్ళ ఆభరణం, 18తులాల వెండి,రెండు మాసాల రెండు గురజాల బంగారాం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ కర్ర వరసిద్ధి వినాయకుని దర్శనార్థం వచ్చిన భక్తులు 58,000 విలువగల వెండిని ముడుపుల రూపంలో సమర్పించుకున్నారు.

ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోరా?

భైంసా, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): గత నెలలో కురిసిన భారీ వర్షాలతో వరద నీరు ఉధృతి తో ప్రవహించడం మూలంగా భైంసా పట్టణ పరిధిలోని పలు ప్రాంతాల రోడ్లు దెబ్బతినగా కల్వర్టులకు గుంతలు ఏర్పడ్డాయి. స్థానిక నర్సింహనగర్ కాలనీ పరిధిలోని లక్ష్మీ నరసింహ ఆలయ సమీపంలోని రోడ్డు మార్గంలోని కల్వర్టు వద్ద పెద్ద పరిమాణంతో గుంత ఏర్పడింది. నిత్యం దినం, రాత్రి అనే తేడా లేకుండా వాహనాల రద్దీ కొనసాగే సంబంధి రోడ్డు మార్గంలోని గుంత ఏర్పడిన ప్రాంతంలో ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. గుంతను గుర్తించక రోడ్డుపై రాకపోకలు నిర్వహించే వాహన చోదకులు అక్కడ ప్రమాదాల బారిన పడుతున్నారు. సంబంధిత ప్రాంతంలో ఒక ప్రైవేట్ కళాశాల, పాఠశాల, నర్సింహ స్వామి ఆలయంతో పాటు పలు కాలనీలకు రాకపోకలు ఇదే మార్గం మీదుగా కొనసాగుతుండటంతో వాహనాల రద్దీ అధికంగా ఉంటోంది. ఇంతటి ప్రాధాన్యత గల రోడ్డు మార్గంలోని కల్వర్టుపై గుంత ఏర్పడి పది రోజులైనా మున్సిపల్ అధికారులు స్పందించిన మరమ్మతులు నిర్వహించక పోవడం పట్ల సర్వత్రా నిరసన వ్యక్తం అవుతోంది. మున్సిపల్ అధికారులు ఇకనైనా స్పందించి కల్వర్టుపై ఏర్పడిన గుంతను పూడ్చివేసి మరమ్మతు చర్యలు తీసుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది.



నరసింహ స్వామి ఆలయ మార్గంలోని కల్వర్టు వద్ద రోడ్డుపై ఏర్పడిన గుంత

వినాయక నిమజ్జన వేడుకల్లో వివాదం

» నిమజ్జన శోభాయాత్రలో సుభాష్ నగర్, ఇంద్రానగర్ యువకుల మధ్య ఘర్షణ

» ఒకరిపై ఒకరు దాడులు » ఆరుగురికి గాయాలు

» ఇంద్రానగర్‌కు చెందిన ప్రతాప్‌కు తలపై తీవ్ర గాయాలు

ఖానాపూర్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : ఖానాపూర్ పట్టణంలో వినాయక నిమజ్జనం వేడుకల్లో వివాదం తలెత్తింది. శనివారం రాత్రి నుంచి ప్రారంభమైన వినాయక నిమజ్జన వేడుకల్లో సుభాష్ నగర్, ఇంద్రానగర్ యువకుల మధ్య తలెత్తిన వివాదం చిలికి చిలికి గాలి వానగా మారింది. తొలత ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇంద్రానగర్ యువకులకు వినాయక నిమజ్జన శోభాయాత్రలో ఉన్న సుభాష్ నగర్ యువకుల మధ్య చిన్నపాటి వివాదం తలెత్తింది. ఇరు వర్గాలు ఓసారి శివాజీ నగర్‌లో గొడవ పడడంతో అక్కడున్నవారు సముదాయించారు. మరోసారి ఈ వర్గాలకు చెందిన యువకులు సాయి నగర్ వద్ద గొడవ పడుతుంటే ఎస్సై రాహుల్ గైక్వాడ్ ఆధ్వర్యంలో పోలీసు బలగాలు వారిని చెదరగొట్టాయి. కాగా ఆదివారం ఉదయం సుమారు తొమ్మిది గంటల ప్రాంతంలో శ్రీరామ్‌నగర్ కాలనీలో మరోసారి ఇరు వర్గాలు తీవ్రంగా ఘర్షణకు దిగారు. ఈసారి జరిగిన ఘటనలో ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడంతో పలువురికి గాయాలయ్యాయి. ఇంద్రానగర్ కాలనీకి చెందిన ప్రతాప్ అనే యువకుడికి తలకు తీవ్ర గాయం అయ్యి రక్తస్రావం అయ్యింది. అదే కాలనీకి చెందిన సాయి అనే యువకుడికి సైతం తలకు గాయం అయ్యి రక్తస్రావం అవుతుండడంతో అతడిని ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ గొడవలో సుభాష్‌నగర్ కాలానికి చెందిన లక్ష్మణ్, రాజేందర్, రాములకు గాయాలైనట్లు ఆ కాలనీ యువకులు తెలిపారు. శ్రీరామ్‌నగర్ కాలనీలో ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు దాడులకు తెగబడుతున్న సమయంలో ఎస్సై రాహుల్ గైక్వాడ్ సహా పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకుని మరోసారి గొడవ పడుతున్న వారిని చెదరగొట్టారు. చిన్నగా మొదలైన గొడవ తలలు పగలగొట్టుకునే వరకు దారి తీయడం పట్ల పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఖానాపూర్‌లో పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసినప్పటికీ పోలీసుల హెచ్చరికలను సైతం పట్టించుకోకుండా కొంతమంది యువకులు వివాదాలకు దిగడం సరి కాదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఎస్సై రాహుల్ గైక్వాడ్‌ను వివరణ కోరగా ఓ సారి గొడవ పడుతుంటే తమ బృందం గొడవ పడుతున్న వారిని చెదరగొట్టిందన్నారు. అయినా ఆ అల్లరి మూకలు తిరిగి మరోసారి గొడవ పడి ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారన్నారు. ఘటనకు కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.



ఖానాపూర్ శ్రీరామ్‌నగర్‌లో ఓ యువకుడిపై దాడి చేస్తున్న దృశ్యం



అల్లరి మూకలను సముదాయిస్తున్న ఎస్సై రాహుల్, పోలీసులు



ఖానాపూర్ వీధుల్లో తలపడుతున్న సుభాష్ నగర్, ఇంద్రానగర్ కాలనీ వాసులు


ఫొటో న్యూస్







పెను గంగానది వద్ద బారులు తీరిన గణనాథులు



గంగమ్మా.. వచ్చేశానమ్మా!

పదకొండు రోజుల పాటు భక్తులతో ఘనమైన పూజలు అందుకున్న గణనాథుడు గంగమ్మ తల్లి ఒడికి చేరాడు. ఆదిలాబాద్ జిల్లా సరిహద్దున గల పెన్ గంగ నదిలో వినాయకులను నిమజ్జనం చేసి వీడ్కోలు పలికారు. భారీ క్రేన్‌ల సహాయంతో ఏకదంతుడి విగ్రహాలను నదిలో నిమజ్జనం చేయగా మండపాల నిర్వాహకులు, భక్తులతో పెన్ గంగ బ్రిడ్జి కిట కిట లాడింది. ఎస్పీ అఖిల్ మహాజన్‌తో పాటు పోలీసు అధికారులు నిమజ్జన ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షించారు.

● ఆంధ్రజ్యోతి, స్టాఫ్ ఫొటోగ్రాఫర్, ఆదిలాబాద్

ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
ఆదిలాబాద్ జిల్లా వార్తలు
5
సోమవారం 8 సెప్టెంబరు 2025





● గిరిజన గ్రామం ఉమాపతికుంట

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని.. ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్ ప్రాంతాలలో ఉన్న గిరిజన గ్రామాల అభివృద్ధికి, గిరిజనుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆది కర్మ యోగి అభియాన్ కార్యక్రమాన్ని అమలులోకి తేనున్నారు. కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రి ఆఫ్ ట్రైబల్ అఫైర్స్ నుంచి గిరిజనుల సంక్షేమానికి, గ్రామాల అభివృద్ధికి గ్రామస్థాయి ప్రణాళికలు తయారు చేయడానికి ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని కార్యోన్ముఖులను చేస్తుంది.

- ఏజెన్సీలో అభివృద్ధి లక్ష్యంగా ప్రగతికి ప్రణాళికలు
- గ్రామస్థాయిలో అన్ని రంగాల ఉన్నతికి కృషి
- మండల స్థాయిలో కొనసాగుతున్న శిక్షణ తరగతులు
- ఈ నెల 9, 10వ తేదీలలో గ్రామాలకు శిక్షణ బృందాలు
- 2030 వరకు గ్రామస్తుల ద్వారానే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు

'ఆదికర్మయోగి'తో.. గిరి గ్రామాల అభివృద్ధి

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలుకు శ్రీకారం



● ఏజెన్సీ ప్రాంతంలో ఇల్లు సైతం సరిగ్గా లేని ఓ కోలాం గిరిజన మహిళ

ఉట్నూర్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఇప్పటికే రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలలో ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమాలపై శిక్షణ తరగతులను నిర్వహించిన గిరిజన సంక్షేమ అధికారులు.. మండల స్థాయిలో శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు. ఈ నెల తొమ్మిది, పదవ తేదీలలో గ్రామాలకు శిక్షణ పూర్తి చేసుకున్న బృందాలు చేరుకోనున్నాయి. 17 ప్రభుత్వ శాఖల సమన్వయంతో గిరిజన గ్రామాలలో పేరుకు పోతున్న సమస్యలను ప రిష్కరించాలని ప్రభుత్వం భావిస్తుంది. స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు పూర్తి అవుతున్నా.. గ్రామీణ గిరిజన ప్రాంతాల ప్రజల పరిస్థితి ఇంకా ఒక కొలి క్కి రాలేదని భావిస్తున్న కేంద్ర ప్రభుత్వం గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపడుతుంది.

రాష్ట్రంలోని 11 జిల్లాల్లో..

కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 30 రాష్ట్రాలలో ని 550 జిల్లాలో ఈ కార్యక్రమాన్ని చేపడుతుండగా.. రాష్ట్రంలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, భద్రాద్రి కొత్తగూడెం, భూపాలపల్లి, ఖమ్మం, మహమ్మదాబాద్,

(తరువాయి 6వ పేజీలో....)

రెండు రోజుల్లో గ్రామస్థాయి ప్రణాళికలు

: కుంర శ్రీనివాస్, బీఎంటీఎస్, ఉట్నూర్



ఉట్నూర్ మండలంలో 16 గ్రామాలను గుర్తించడం జరిగింది. 8న ఆయా గ్రామాలలో బృందాల సూచన మేరకు గ్రామంలో చాటింపు చేయడం జరుగుతుంది. 9న గ్రామంలోని యువకులు, పెద్ద మనుషులు, మహిళా సంఘాలతో సమావేశాలు నిర్వహించి గ్రామానికి అవసరమయ్యే మౌలిక వసతుల గురించి చర్చించడం జరుగుతుంది. 10వ తేదీన గ్రామస్థుల సమక్షంలో పనుల కోసం అంచనాలు తయారు చేస్తాం. గ్రామాల ప్రణాళికలు మండల నోడల్ అధికారికి అందించడం జరుగుతుంది.

మండల స్థాయిలో శిక్షణ పూర్తి చేశాం

: రాంప్రసాద్, ఎంపీడీవో, ఉట్నూర్



జిల్లా స్థాయి అధికారుల ఆదేశాల మేరకు ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమం అమలు కోసం మండల స్థాయిలో బ్లాక్ లెవల్ మాస్టర్స్ ట్రైనింగ్ పూర్తి చేశాం. శిక్షణ పూర్తి చేసుకున్న బీఎంటీఎస్‌ఎలు గ్రామాలకు వెళ్లి గ్రామస్థాయిలో గ్రామస్థులను, యువకులను, మహిళలను సమీకరించి వారి ద్వారా గ్రామాలకు అవసరమయ్యే ప్రణాళికను సిద్ధం చేస్తారు. గ్రామంలో తయారు అయిన ప్రణాళికలను జిల్లా నోడల్ అధికారికి అప్పగిస్తాం.

ఆదిలాబాద్ జిల్లాలో 150 గ్రామాలను గుర్తించాం

: జాదవ్ అంబాజి, ఐటీడీఏ డీడీ, ఉట్నూర్



ఆదికర్మయోగి అభియాన్ కార్యక్రమం కింద 150 గిరిజన గ్రామాలను గుర్తించాం. ఇప్పటికీ రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాలు పూర్తి అయ్యాయి. మండల స్థాయిలో కూడా బ్లాక్ లెవల్ బృందాలకు రెండు రోజుల శిక్షణ పూర్తి చేశాం. ఈ కార్యక్రమం ద్వారా మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేయడం జరుగుతుంది. 150 గ్రామాలలో తయారు చేసిన ప్రణాళికలను రాష్ట్ర గిరిజన సంక్షేమ అధికారులకు అప్పగించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఈ పనుల నిర్వహణ కోసం నిధులు మంజూరు చేస్తుంది.

అవినీతి అధికారులపై సస్పెన్షన్ కొరడా

● అడ్డదారిలో అడ్రస్ మార్చిన ఆర్ఐతో పాటు తహసీల్దార్‌లపై సస్పెన్షన్ వేటు

ఇచ్చోడ, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): అక్రమార్జనే లక్ష్యంగా అవినీతి సొమ్మే ధర్మంగా.. పాటిస్తూ ఒక వ్యక్తి స్థానికతనే మార్చిన అధికారులపై జిల్లా పాలనాధికారి రాజార్షి షా కఠిన చర్యలకు పునుకున్నారు. ఈనెల మూడవ తేదీన జిల్లా కలెక్టర్ తహసీల్దార్ సత్యనారాయణ, ఆర్ఐ హుస్సేన్‌లను సస్పెండ్ చేసినట్లు ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే.. ఇటీవల ఇచ్చోడ మండలంలోని అడేగామ(బి) గ్రామానికి చెందిన మాజీ సర్పంచి కదం వనిత అమె భర్త కదం సుభాష్‌ల ప్రమేయం లేకుండా నకిలీ ధృవ పత్రాలతో ఓటరు పోలింగ్ బూత్‌లను తమ స్వగ్రామమైన అడేగామ(బి) 140 ఎంచి నుంచి ఇచ్చోడలోని 137వ బూత్‌కు మార్చారు. ఈ మేరకు బాధితులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టగా రంగంలోకి దిగిన పోలీసులు పోలింగ్ బూత్ మార్పులో ప్రమేయం ఉన్న ముగ్గురు వ్యక్తులతో పాటు ఇచ్చోడ తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐగా విధులు నిర్వహిస్తున్న హుస్సేన్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగింది. ఇందులో తహసీల్దార్ ప్రమేయం ఉన్నట్లు గుర్తించిన పోలీసులు తహసీల్దార్ సత్యనారాయణ రావ్‌ను ఏ6గా పేరును జొడించడం జరిగింది. ఆగస్టు 28వ తేదీ నుంచి తహసీల్దార్ సత్యనారాయణ ఉన్నతాధికారులకు ఏటాంటి సమాచారం ఇవ్వకుండా విధులకు గైర్హాజరవుతు వస్తున్నట్లు తెలిసింది. తహసీల్దార్ సత్యనారాయణ రావు పాత్ర ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఆయనను అరెస్ట్ చేయకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. ఇంత తతంగం జరుగుతున్న స్థానిక రెవెన్యూ కార్యాలయ సిబ్బంది విషయం బయటకి రాకుండా ఉంచడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిలో వారిద్దరితో పాటు పలువురు అధికారుల పాత్రపైన సందేహాలున్నాయని స్థానికులు అనుకుంటున్నారు.

పాముకాటుతో యువరైతు దుర్మరణం



చిక్రం లింగు (ఫైల్)

నేరడిగొండ, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని గాజలి గ్రామానికి చెందిన చిక్రం లింగు (25) వృత్తి వ్యవసాయం. బుధవారం రాత్రి పంటను అడవి పందుల ధ్వంసం చేస్తున్నాయని పంటకు కాపలాగా వెళ్లాడు. రాత్రి వెళ్లిన లింగు ఉదయం తిరిగి ఇంటికి రాకపోవడంతో గురువారం ఉదయం కుటింబికులు చేనులోకి వెళ్లి చూడగా లింగు మాట్లాడకుండా అపస్మారక స్థితిలో ఉండటాన్ని గమనించి స్థానిక డాక్టర్‌ని సంప్రదించగా వెంటనే 108కి కాల్ చేసి ఆదిలాబాద్ రిమ్స్ హాస్పిటల్ తరలించారు. రిమ్స్ వైద్యులు లింగుని రక్త పరీక్షలు జరిపి పాము కాటుకు గురైనట్లు తెలిపారు. సరియైన టైంకి హాస్పిటల్‌కి రాకపోవడంతో శనివారం రాత్రి చికిత్స పొందుతు వృతి చెందాడని డాక్టర్స్ తెలిపారు. లింగు మరణ వార్త విన్న గాజిలీ గ్రామంలో ఒక్కసారిగా మృతుని ఇంట రోదనలు మిన్నంటాయి. ఇంటికి పెద్దదిక్కుని కోల్పోయిన రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. మృతునికి అన్న జంగు, చెల్లెలు అనురాధ, తండ్రి వెంకట్, తల్లి అనసూయలు ఉన్నారు.



పెన్‌గంగా వద్ద మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్



గణేష్ ప్రతిమల నిమజ్జనోత్సవాన్ని పర్యవేక్షిస్తూ..

ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జనం

● ఎస్పీ అఖిల్ మహాజన్ ● పెన్‌గంగా నది వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తు

జైనథ్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): జిల్లాలో గత పదకొండు రోజులుగా నిర్వహిస్తున్న వినాయక నవరాత్రులలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గణేష్ నిమజ్జన ప్రక్రియ ఆదివారం ప్రశాంతంగా ముగిసినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. శనివారం రాత్రి జిల్లా కేంద్రంతో పాటు జైనథ్, బోరజ్ మండలాల నుంచి వచ్చిన గణేష్ విగ్రహాలను మండలంలోని పెన్‌గంగా నదిలో భారీ పోలీసు బందోబస్తు మధ్యం నిమజ్జనం చేశారు. జిల్లాలోని పోలీసు యంత్రాంగం అహర్నిశలు కష్టపడుతూ భారీ పోలీసు బందోబస్తు నిర్వహించామని అన్నారు. ఇందుకు పోలీసు యంత్రాంగానికి ఇందుకు సహకరించిన జిల్లా ప్రజలకు నిర్వాహకులకు ఎస్పీ అఖిల్ మహాజన్ అభినందనలు తెలపారు. ఇందుకు జిల్లావ్యాప్తంగా ఇలాంటి సంస్కృతీ, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని ప్రజలను కోరారు. పెన్‌గంగా వద్ద గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని పోలీసు అధికారులతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ కాజల్‌సింగ్, అడిషనల్ ఎస్పీలు సి.సమైజాన్‌రావ్, బి.సురేందర్ రావ్, ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి, జైనథ్ ఎస్ఐ గౌతం జైనథ్, బోరజ్ తహసీల్దార్‌లు ఆత్రం నారాయణ, రాథోడ్ రాజేశ్వరిలతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



పెన్‌గంగా నదిని పరిశీలిస్తూ..

నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి కృషి

● బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. ఆదివారం నేరడిగొండ మండల కేంద్రంలో బోథ్ ఎమ్మె ల్యే అనిల్ జాదవ్‌ను బోథ్ మండలం వంజారి సంఘం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బోథ్ మండల కేంద్రంలో వంజారి సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. దీనిపై ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సానుకూలంగా స్పందించారు. అనంతరం బజార్‌హత్నూర్ మండలంలోని మంజిరం తండా ధర్యాప్సింగ్ మహరాజ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసానికి రాగా.. ఎమ్మెల్యే మహరాజ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నానక్ సింగ్, సాబ్లే సరిచంద్, సాబ్లే ప్రతాప్, సకారం, జగదీష్, తదితరులు ఉన్నారు.

నేరడిగొండ: మండల కేంద్రంలో నిర్వహించిన గణనాథుల ప్రతిమలను నిమజ్జనానికి తీసుకువెళతుండగా.. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసం వద్ద గణనాథులను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా యువకులతో కలిసి నృత్యాలు చేస్తూ నిమజ్జనానికి సాగనంపారు. శాంతియుతంగా వినాయక నవరాత్రులు జరిపినందుకు యువకులకు వినాయక నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.



ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్థులు



యువకులతో కలిసి నృత్యాలు చేస్తూ..

నోటిఫికేషన్ విడుదల చేయాలి

● రాష్ట్ర మంత్రిని కలిసిన టీపీటీఎఫ్ ప్రతినిధులు 6లో...

ఇచ్చోడలో ఆదిదేవుడి నిమజ్జనం

● గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికిన భక్తులు 7లో...



ఉట్నూర్‌లో మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ శ్రేణులు

పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు..

● బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్

ఉట్నూర్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్తుందని దసరా-బతుకమ్మ పండుగకు పేదలకు మోదీ గిఫ్ట్ ఇస్తున్నారని బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేష్‌రాథోడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్‌చౌరస్తాలో ప్రధాని మోదీ చిత్రపటానికి బీజేపీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోదీ పాలనలో పన్నుల ఉపశమనం కలిగించి ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్తుందన్నారు. తాజాగా జీఎస్టీ తగ్గింపు నిర్ణయం పేద మధ్యతరగతి కుటుంబాలకు నేరుగా లాభం చేకూరుతుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల దినసరి అవసర వస్తువులు, గృహ వినియోగ వస్తువులపై ధరలు తగ్గడం వలన పేదల జీవన వ్యయం గణనీయంగా తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో పన్నుల భారం వలన సామాన్య ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు మోదీ జీఎస్టీ సంస్కరణలు, ఊరట కలిగించడమే కాకుండా మరియు ఆర్థిక ఉపశమనం మాత్రమే కాదని పేదల అభ్యున్నతి పట్ల మోదీ ప్రభుత్వ నిబద్ధతకు నిలువుటద్దం లాంటిదని రితేష్‌రాథోడ్ అభివర్ణించారు. ఈ నెల 22 నుంచి అమలులోకి వచ్చే నూతన జీఎస్టీ రిఫార్మ్ బతుకమ్మ దసరా పండుగలకు ప్రధాని నరేంద్ర మోదీ గిఫ్ట్‌గా పేర్కొన్నారు. మోదీ నిజాయితిగా పాలన వల్లే పేద మధ్య తరగతి ప్రజలకు, రైతులకు, మహిళలకు, విద్యార్థులకు లాభం చేకూరుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సంస్కరణలతో వ్యవసాయ యంత్రాల కోత, విత్తనాలు, పరికరాలపై 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గిందన్నారు. రైతు ఖర్చులు తగ్గి, ఉత్పత్తి పెరిగేలా మోదీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. పేద మధ్య తరగతి పిల్లకలు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో విద్యార్థులపై భారమయ్యే పన్నులు తగ్గించి విద్య ఖర్చులు తగ్గేలా రూపాల్పన చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు బింగి వెంకటేశ్, జాతీయ నాయకులు శ్రీరామ్‌నాయక్, రాష్ట్ర మహిళా మోర్చా నాయకులు జాదవ్ సుమన్‌బాయి, జిల్లా కార్యదర్శి కొండేరి రమేష్, గిరిజన మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ శేషారావు, నాయకులు తోగిటి నాగభూషణం, కాల్వరవి, సాడి గేరాజేశ్వర్, రవీందర్, సిపతి లింగాగౌడ్, చింతల రమణ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కార్తిక్ మాదిగ

మహాధర్నాను జయప్రదం చేయాలి

● ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కార్తీక్ మాదిగా

ఆదిలాబాద్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): ఈనెల 8న కలెక్టరేట్ ముందు జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కార్తీక్ మాదిగా తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని రణదివ్యనగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధుల పెన్షన్, దివ్యాంగుల పెన్షన్ పెంచుతామని చెప్పి 20 నెలలు గడుస్తున్న కూడా పెన్షన్ల మీద ఆధారపడి జీవిస్తున్న ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగా పిలుపు మేరకు పెన్షన్ల పెంపు సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టర్ల మహాధర్నాలో భాగంగా ఆదిలాబాద్ కలెక్టరేట్ ముందు జరిగే మహాధర్నాకు ప్రతి డివిజన్, మండలం నుంచి దివ్యాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, బీడీ కార్మికులు పెద్దఎత్తున హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఇందులోఆదిలాబద్ ఇన్‌చార్జి సందే కార్తిక్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగా, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు నాందేవ్, చేయూత హక్కుల పోరాట సమితి, నాయకులు పుల్లూరి రాజన్న, పుంద్రు రమేష్, అశోక్, పెన్షన్‌దారులు, తదితరులు పాల్గొన్నారు.



సోనాలలో రేషన్ పంపిణీ చేస్తున్న ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్

సోనాలలో నూతన కార్డుదారులకు బియ్యం పంపిణీ

బోథ్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): సోనాల మండల కేంద్రంలో నూతనంగా రేషన్ కార్డులు మంజూరు అయిన లబ్ధిదారులకు ఆదివారం రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని తెలంగాణ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు పేదలకు రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. దీంతో ఎంతోమంది రేషన్ బియ్యంకు నోచుకోలేదని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పడిన తర్వాత బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందన్నారు. నిరుపేదలకు సన్న బియ్యం అందించి ప్రభుత్వం పేదల కోసం పని చేస్తుందని నిరూపించడం జరిగిందన్నారు. అర్హులైన వారందరికీ భవిష్యత్తులో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల పోతన్న, సోషల్ మీడియా కన్వీనర్ బి.రమేష్, పట్టణ అధ్యక్షులు చెట్లపల్లి అనిల్, సహకార సంఘం డైరెక్టర్ పోశెట్టి, నాయకులు అమృతరావ్, పార్టీ మాజీ సర్పంచ్ రాందాస్, మాధవరావు పటేల్, చెట్లపల్లి సుధీర్, జ్ఞానేశ్వర్, సుదర్శన్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

గ్రహణం సందర్భంగా.. గణపతి మండపాల మూసివేత

బోథ్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఆదివారం రాత్రి సంపూర్ణ చంద్రగ్రహనాన్ని పురస్కరించుకొని ఆదివారం మధ్యాహ్నం నుండి మండల కేంద్రంలోని గణేష్ మండపాల వారు గణనాథుని దర్శనం కాకుండా పారీలను కట్టి మూసివేశారు. ఈ సందర్భంగా పలువురు నిర్వాహకులు మాట్లాడుతూ వేద పండితుల సూచనల మేరకు మండపాలను మూసి వేయడం జరిగిందని పేర్కొన్నారు. అంతేగాక పూజా కార్యక్రమాలను నిలిపివేయడం జరిగిందన్నారు.



బోథ్‌లో గణనాథుడి మండపాన్ని మూసి ఉంచిన దృశ్యం

